సీసీరోడ్డు కావాలా.. కమ్యూనిటీ హాల్ కావాలా.. ఆలయాల నిర్మాణాలు.. పార్కుల అభివృద్ధి.. ఇలా ఒక్కటేమిటి.. ఏది అడిగితే అది రోజుల వ్యవధిలోనే పనులు పూర్తవుతున్నాయి. ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూసే అవసరం లేకుండానే మంత్రి మల్లారెడ్డి తన సొంత నిధులతోనే జోరుగా అభివృద్ధి పనులు చేయిస్తున్నారు. ఇప్పటికే ఎన్నో గ్రామాలు, కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. అందులో భాగంగానే మేడ్చల్ పెద్ద చెరువు కట్టను అభివృద్ధి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. -మేడ్చల్


మేడ్చల్ పెద్ద చెరువు కట్ట దుస్థితి

'పెద్ద'మనసు చేసుకోండి..!

మేడ్చల్ పెద్ద చెరువు కట్టపై సీసీ రోడ్డు వేయాలి

- చెరువును అభివృద్ధి చేస్తే ఎంతోమందికి మేలు
- కట్టపై నుంచి పెద్దఎత్తున ప్రజల రాకపోకలు
- మంత్రి మల్లారెడ్డి స్పందించాలని స్థానికుల వినతి


నీటితో కళకళలాడుతున్న మేడ్చల్ పెద్ద చెరువు

అడుగడుగునా గుంతలు

మేడ్చల్ పట్టణం కిందిబస్తీ నుంచి చెక్‌పోస్ట్ వరకు మేడ్చల్ పెద్ద చెరువు విస్తరించి ఉంది. చెరువు కట్టపై ఏళ్ల క్రితం 44వ జాతీయ రహదారి ఉండేది. మిషన్ కాకతీయలో చెరువు కట్టకు మరమ్మతులు చేసినా.. అది అప్పటి వరకే పరిమితమైంది. మేడ్చల్ నుంచి నిత్యం మేడ్చల్ పారిశ్రామికవాడకు వందల మంది కట్ట మీదుగానే ప్రయాణం సాగిస్తున్నారు. ఆటోలు, నడక దారిలో, ద్విచక్రవాహనాలపై రాకపోకలు సాగిస్తున్నారు. ప్రస్తుతం చెరువు కట్ట అధ్వాన్నంగా తయారైంది. పూర్తిగా గుంతలమయమై ప్రయాణానికి ఇబ్బందిగా మారింది. అడుగడుగునా గుంతలు, వర్షం పడితే చిత్తడిగా తయారై బురదమయంగా మారింది. కట్టపై ఇరువైపులా చెట్లు ఎపుగా పెరిగి ప్రయాణానికి ఇబ్బందిగా మారింది.

రోడ్డు బాగు చేస్తే అందరికీ ఉపయోగం..

మేడ్చల్ నుంచి చెక్‌పోస్ట్ వరకు ఉన్న కట్టపై రోడ్డు వేస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. కట్టపై రోడ్డు వేస్తే పరిశ్రమలకు వెళ్లే కార్మికులకు ప్రయాణం సులువుగా మారుతుంది. కట్టను కొద్దిగా వెడల్పు చేసి వాహనాలు తిరిగేలా తయారు చేస్తే మేడ్చల్ నుంచి నగరం వైపు, నగరం వైపు నుంచి మేడ్చల్‌కు వచ్చే ప్రయాణికులు చెక్‌పోస్ట్ నుంచి జాతీయ రహదారితో సంబంధం లేకుండా కట్టపై నుంచి మేడ్చల్‌కు చేరుకోవచ్చు. దీని వల్ల మేడ్చల్ పట్టణంలో జాతీయ రహదారిపై సగం ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టవచ్చు.

పర్యాటక కేంద్రంగా మార్చవచ్చు..

కట్టను అభివృద్ధి చేస్తే పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయవచ్చు. చెరువు నీటిని రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రభావంతో ఆయకట్టు లేకపోవడంతో వదిలే అవకాశం లేదు. దీంతో చెరువులో ఎప్పుడూ నీరు నిండుగా ఉంటుంది. సిద్దిపేట కోమటి చెరువులో ఏర్పాటు చేసినట్లుగా బోటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు కట్టపై కూర్చొనేందుకు బల్లలు ఏర్పాటు చేస్తే పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉంటుంది. పలు అభివృద్ధి పనులు చేపట్టి మినీ ట్యాంక్ బండ్‌గా మారిస్తే ఎంతోమంది ఎంజాయ్ చేసే అవకాశం ఉంది. ఈ ప్రతిపాదనలను గతంలో పాలకులు తయారు చేసినా అవి ఎవరి హయాంలో అమలు కాలేదు. మంత్రి మల్లారెడ్డి తన సొంత డబ్బులు వెచ్చిస్తూ అభివృద్ధి చేస్తుండటంతో మేడ్చల్ పెద్ద చెరువును తుమ్మ చెరువు తరహాలో అభివృద్ధి చేయాలని మేడ్చల్ వాసులు కోరుతున్నారు.

మంత్రి దృష్టికి తీసుకెళ్లాం



మేడ్చల్ పెద్ద చెరువు కట్ట అభివృద్ధి విషయాన్ని మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లాం. అభివృద్ధి చేస్తే మేడ్చల్‌కు అందం వస్తుందని చెప్పాం. తన దృష్టిలో ఉందని సాధ్యమైనంత త్వరలో అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మున్సిపల్ తరఫున సహకారం అందజేస్తాం.
- దీపికనర్సింహారెడ్డి, మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్.

అందరికీ ఉపయోగకరంగా..



చెరువు కట్టను అభివృద్ధి చేస్తే అందరికీ ఉపయోకరంగా ఉంటుంది. ట్రాఫిక్ సమస్య తీరడంతో పాటు, కార్మికులకు, మేడ్చల్ వాసులకు ఎంతో దూరం తగ్గుతుంది. మంత్రి సీసీ, బీటీ రోడ్లు గ్రామాల్లో వేయిస్తున్నట్లుగానే మేడ్చల్ కట్టపై రోడ్డు నిర్మాణం చేయించాలి.
- పీఎల్ లక్ష్మణ్‌రావు ముదిరాజ్, మేడ్చల్

పర్యాటక కేంద్రంగా చేయాలి



మేడ్చల్ పెద్ద చెరువును అన్ని విధాలా అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి. చెరువులో బోటింగ్ ఏర్పాటు చేసి, కట్టపై నైట్ బజారు ఏర్పాటు చేసి, ఫుడ్ కోర్టులు, పిల్లల ఆటలకు ఉపయోపడే వస్తువులను ఏర్పాటు చేస్తే ఎంతో బాగుంటుంది.
- అఫ్సర్ అలీ, మేడ్చల్

ఉద్యమకారుల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం


మంత్రి మల్లారెడ్డి సమక్షంలో ఉద్యమకారుడు జిట్టా శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు

జవహర్‌నగర్: ఉద్యమకారుల పోరాట ఫలితంతోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం మంత్రి మల్లారెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉద్యమకారులు పిన్నోజు సుధాకర్‌చారి, ఎల్లస్వామి, రాజయ్య, మహేష్, పరుశురాం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


మంత్రి మల్లారెడ్డిని కలిసిన నాగారం ఇందిరాప్రియదర్శిని కాలనీవాసులు

దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి నిధులు

కీసర: మంత్రి మల్లారెడ్డిని నాగారం మున్సిపాలిటీకి చెందిన ఇందిరా ప్రియదర్శిని కాలనీవాసులు సోమవారం నగరంలోని ఆయన నివాసంలో కలిశారు. దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షల నగదును మంత్రి మల్లారెడ్డి కాలనీవాసులకు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్‌యాదవ్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సక్సెస్ మీ చేతుల్లోనే..

మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ

మేడ్చల్‌రూరల్: సక్సెస్ ఎక్కడి నుంచో రాదని, ఎవరి సక్సెస్ వారి చేతుల్లోనే ఉంటుందని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఏర్పర్చుకొని ఆ లక్ష్యాన్ని సాధించడమే సక్సెస్ అన్నారు. మనిషిని నడిపించేది మెదడు అని గుర్తించాలని, గౌరవమే పెద్ద ఆస్తి అని తెలిపారు. నిత్య విద్యార్థిగా ఉంటేనే జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలుస్తారని వివరించారు. అంతకుముందు ఐపీఎస్ అధికారి రూపేశ్, జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ మంజూర్ ఉస్సేన్ ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నర్సింహారెడ్డి, సెక్రటరీ త్రిశూల్‌రెడ్డి, ట్రెజరర్ త్రిలోక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లోకనాథం, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


బ్రదర్ షఫీని సన్మానిస్తూ..

రెవెన్యూ గ్రామంగా బర్సిగూడ

కీసర: కీసర మండలంలోని భోగారం అనుబంధ గ్రామమైన బర్సిగూడ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా గుర్తిస్తూ ఈమేరకు సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ప్రభుత్వ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ కార్యదర్శి నవీన్‌మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు బర్సిగూడ గ్రామం రెవెన్యూ గ్రామంగా గుర్తింపు లేకపోవడంతో ఇక్కడి భూములున్న రైతులు ఇబ్బందులు పడ్డారు. ఇకపై ప్రభుత్వం కొత్తగా బర్సిగూడ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా గుర్తించడంతో బర్సిగూడ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గౌడవెల్లిలో అభివృద్ధి పనులు



మేడ్చల్: మండలంలోని గౌడవెల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సర్పంచ్ సురేందర్‌ముదిరాజ్ శంకుస్థాపనలు చేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మినీ చిల్డ్రన్ పార్క్, స్వాగత కమాన్ పనులకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెంటమ్మ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బస్సును పునరుద్ధరించాలని వినతి



మేడ్చల్‌రూరల్: మండలంలోని ఎల్లంపేట్ గ్రామానికి గతంలో వచ్చే బస్సు కొన్ని రోజుల నుంచి రావడం లేదని తిరిగి పునరుద్ధరించాలని గ్రామ ఉపసర్పంచ్ గోప గణేశ్, వార్డు సభ్యులు డిపో మేనేజర్ సుధాకర్‌కు వినతి పత్రం అందజేశారు. గతంలో గ్రామ విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం 8.30 గంటల సమయంలో వచ్చే బస్సును తిరిగి కొనసాగించాలని కోరారు. ఉపసర్పంచ్ గణేశ్, వార్డు సభ్యులు రమేష్ యాదవ్, సుధాకర్, నాయకులు రాజిరెడ్డి, ఎల్లయ్య, నర్సింహ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో వంద శాతమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్

సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రభుత్వ ప్రాధాన్యతకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నట్లు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్ తెలిపారు. ఉన్నతాధికారుల సూచనలు, సలహాలను పాటిస్తూ.. ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి పథకాలను జిల్లాలో వంద శాతం లక్ష్యం సాధించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. హరితహారంలో భాగంగా లక్ష్యం మేరకు మొక్కలు నాటుతున్నామన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీ లక్ష్యానికి అనుగుణంగా పంపిణీ చేస్తున్నామన్నారు. బీసీ, మైనారిటీ సంక్షేమ పథకాలకు సంబంధించి జిల్లాలో లబ్దిదారులను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఎంపిక కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. గృహలక్ష్మి పథకం కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తిస్తున్నట్లు



తెలిపారు. జిల్లాలో కారుణ్య నియామకాలు పూర్తి చేసామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకలు, హరితహారం, ఆసరా ఫించన్లు, గొర్రెల పంపిణీ, బీసీ, మైనారిటీలకు రూ.లక్ష ఆర్థిక సహాయం, గృహలక్ష్మి, దళిత బంధు, ఇంటి పట్టాల పంపిణీ, జీఓ 59, కారుణ్య నియామకాలు, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ వంటి పలు విషయాలపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా మారాలి


ఓరియంటేషన్ డేలో ఎమ్మెల్యే వివేకానంద

మేడ్చల్‌రూరల్: విద్యార్థులు నేటి పోటీ ప్రపంచాన్ని తట్టుకుని నివాలని, అందుకు తగ్గట్టు సిద్ధం కావాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాల ఓరియంటేషన్ డేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టీ హబ్ ఏర్పాటుతో ఎంతోమంది ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు మంచి అవకాశాలు కల్పించిందన్నారు. విద్యార్థులు మంచి ప్రణాళికలు రూపొందించుకుని, వాటిని అమలు చేసేందుకు సిద్ధమవ్వాలని తెలిపారు. జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ మన్సూర్ హుస్సేన్ మాట్లాడుతూ భవిష్యత్‌లో హైదరాబాద్ ఫైనాన్షియల్ సిటీగా మారబోతుందని ఈ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు ఫైనాన్స్ రంగంలో పనిచేయడానికి సిద్ధం కావాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బాలారెడ్డి, సెక్రటరీ టీవీ రెడ్డి, డైరెక్టర్ సరోజ, ప్రిన్సిపాల్ శ్రీలత, డైరెక్టర్లు అనురాగ్‌రెడ్డి, రాజు, టీపీఓ శ్రీకాంత్, ఏఓ హరిప్రసాద్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

డీఎల్‌పీఓపై ఫిర్యాదు

మేడ్చల్: డివిజనల్ పంచాయతీ అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదును అందజేశారు. గౌడవెల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ అలీవుద్దీన్‌లో స్కూల్ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నా తప్పుడు నివేదికలు డీఎల్‌పీఓ ఇచ్చారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదు చేశారు.

యోగా ఫర్ యంగ్‌స్టర్స్



మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలోని సీఎంఆర్ఐటీ కళాశాలలో సోమవారం యోగా ఫర్ యంగ్‌స్టర్స్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్, ఈకో క్లబ్, స్కౌట్స్ అండ్ గైడ్స్, టీమ్ ఆయుధ, యోగా క్లబ్ ఆధ్వర్యంలో యోగా ఫర్ యంగ్‌స్టర్స్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు యోగాసనాలు, వాటి ప్రయోజనాలను వివరించారు. సుస్థిరమైన అభివృద్ధి సాధించాలంటే యువతలో శాంతి కీలకపాత్ర పోషిస్తుందని, యోగాతో మరింత మెరుగు పడుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో యోగా నిపుణులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ, పోచమ్మ అమ్మవార్లకు పూజలు



కీసర: కీసరగుట్టలో గ్రామ దేవతలు ఎల్లమ్మతల్లి, పోచమ్మతల్లి ఆలయాల్లో అర్చకుల చేత పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.మాధురి, ఉపసర్పంచ్ లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బెలిదే రమేష్‌గుప్తా, నాయకులు అల్లదుర్గం ఆంజనేయులు, భానుశర్మ, గంగారం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై 96 ఫిర్యాదులు

జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

సాక్షి, మేడ్చల్ జిల్లా: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలు, బస్తీలు, గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై 96 వినతులను రాతపూర్వకంగా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణిలో ప్రధానంగా మిస్సింగ్ సర్వే నంబర్లు, భూ విస్తీర్ణంలో తేడాలు, భూమి రకంలో తేడాలు, నిషేధిత జాబితా నుంచి తొలగించడం, పట్టా భూమి అసైన్డ్ భూములుగా నమోదవడం వంటి సమస్యలపై పలువురు జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేశారు. అలాగే, భూకబ్జాలు,



అక్రమ నిర్మాణాలపై కూడా వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల అర్జీలను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిశీలించి, వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

మేడ్చల్: మున్సిపాలిటీ పరిధిలోని గిర్మాపూర్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి మల్లారెడ్డి నివాసంలో ఆయన వారికి స్వాగతం పలికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మేడ్చల్ నియోజకవర్గంలో తాను చేస్తున్న అభివృద్ధి పనులు, సీఎం ప్రవేశ పెడుతున్న పథకాలతో గ్రామాల్లో ప్రతిపక్ష పార్టీలు ఖాళీ అవుతున్నాయని మంత్రి అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, జెడ్పీటీసీ శైలజ విజయానందరెడ్డి ఉన్నారు. పార్టీలో చేరిన వారిలో ప్రేంకుమార్, దశరథ, కుమార్, యాదగిరి, రాజలింగం, ముత్యాలు, శ్రీను, పాండు తదితరులు ఉన్నారు.

క్రీడాకారులకు క్రీడాదుస్తుల పంపిణీ



కీసర: కీసర జోనల్‌స్థాయి ఖోఖో పోటీలు సోమవారం కీసర ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో ప్రారంభమయ్యాయి. క్రీడాపోటీల సందర్భంగా క్రీడాపోటీల్లో పాల్గొంటున్న కీసరగుట్టకు చెందిన విద్యార్థులకు సుమారు 25 మంది క్రీడాకారులకు కీసర మాజీ ఎంపీటీసీ సభ్యుడు బెలిదే రమేష్ గుప్తా, క్రీడాదుస్తులను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ చేసేందుకు ముందుంటానన్నారు. జోనల్‌స్థాయిలో చక్కటి ప్రతిభ కనబర్చి రానున్న జిల్లాస్థాయి క్రీడాపోటీల్లో సత్తాచాటాలన్నారు.

హరితహారాన్ని విజయవంతం చేయాలి

కీసర: నాగారం మున్సిపాలిటీలో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకురావాలని నాగారం 7వ వార్డు కౌన్సిలర్ గూడురు సబితాఆంజనేయులుగౌడ్ అన్నారు. సోమవారం వార్డు పరిధిలోని వివిధ కాలనీవాసులకు హరితహారంలో భాగంగా హోంనీడ్స్ మొక్కలను పంపిణీ చేసే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో పెద్ద ఎత్తున హరితహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



రామలింగేశ్వరుడికి భస్మాభిషేకం



కీసర: శ్రావణ మాసోత్సవాల ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో భాగంగా రెండో సోమవారం కీసరగుట్ట శ్రీభవానీరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వేదపండితులు విశేష పూజలను నిర్వహించారు. గర్భాలయంలో కొలువైన శ్రీస్వామివారికి తెల్లవారుజామున మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం అనంతరం భస్మాభిషేకం కన్నుల పండువగా నిర్వహించారు. శివుడికి ఇష్టమైన సోమవారం కావడంతో స్వామివారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు కీసరగుట్టకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ తటాకం రమేష్, ఈఓ నాగేందర్, ఫౌండర్ ఫ్యామిలీ సభ్యులు, ట్రస్టు బోర్డు సభ్యులు, భక్తులు, పండితులు బల్‌రాంశర్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మున్సిపాలిటే లక్ష్యంగా..



కీసర: నాగారం మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు వెస్ట్‌గాంధీనగర్‌కాలనీలో రూ.5 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులతో పాటు రాంపల్లి పరిధిలో గోకుల్‌నగర్‌లో కాలనీ డ్రైనేజీ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులోని సమస్యలను పరిష్కరించేందుకు పెద్దఎత్తున మున్సిపల్ నిధులను కేటాయిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బండారి మల్లేషయాదవ్, కౌన్సిలర్లు గోక కళావతి, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, కాలనీ అసోషియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో పనిచేస్తే విజయం

ఘట్‌కేసర్: నిబద్ధత అనేది లక్ష్యాల వైపు మనల్ని నడిపించే తిరుగులేని శక్తి అని హైదరాబాద్ జేఎన్టీయూ డిప్యూటీ డైరెక్టర్, డైరెక్టరేట్ ఆఫ్ అకడామిక్ అఫైర్స్ శ్వేత అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని కొండాపూర్ సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ మొదటి సంవత్సరం ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌కు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశ్వాసం, నిబద్ధత మన జీవితాలపై లోతైన ప్రభావం చూపుతాయన్నారు. విజయం సాధించాలంటే ఆత్మవిశ్వాసం, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఉదయ్‌కిరణ్, సంస్కృతి



మాట్లాడుతున్న ముఖ్యఅతిథి శ్వేత

విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్ రెడ్డి, చైర్మన్ రమణారెడ్డి, గౌరవ అతిథి చిరంజీవి, హెచ్ఓడీ రాజేశ్వర్‌రెడ్డి, టీపీఓ నీలం సింగ్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంలో నిష్ణాతులను చేసేందుకే శిక్షణ

ఐటీసీ అకాడమీ తెలుగు రాష్ట్రాల హెడ్ గోపాల్

ఘట్‌కేసర్: విద్యార్థులను అధునాతన సాంకేతిక పరిజ్ఞానంలో నిష్ణాతులను చేసేందుకు అధ్యాపకులకు శిక్షణ ఇస్తున్నట్లు ఐటీసీ అకాడమీ తెలుగు రాష్ట్రాల హెడ్ గోపాల్ అన్నారు. వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో సీఎస్ఈ, ఐటీసీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం 'సేల్స్‌ఫోర్స్' టెక్నాలజీపై అధ్యాపకులకు ఐదు రోజుల అధ్యాపకుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీసీ అకాడమీ నుంచి ఏటా సుమారు 12 వేల మంది అధ్యాపకులు, సుమారు 20 వేల మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారన్నారు. డీన్ విష్ణుమూర్తి, డీన్ విజయకుమార్, శ్రీదేవి, సమన్వయకర్త రమణకుమార్, శివప్రకాంత్, ఐటీసీ ప్రతినిధులు పాషా, రాఘవేంద్రస్వామి, అధ్యాకులు పాల్గొన్నారు.


ముఖ్యఅతిథి గోపాల్‌తో అనురాగ్ యూనివర్సిటీ అధ్యాపకులు

సీసీరోడ్డు కావాలా.. కమ్యూనిటీ హాల్ కావాలా.. ఆలయాల నిర్మాణాలు.. పార్కుల అభివృద్ధి.. ఇలా ఒక్కటేమిటి.. ఏది అడిగితే అది రోజుల వ్యవధిలోనే పనులు పూర్తవుతున్నాయి. ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూసే అవసరం లేకుండానే మంత్రి మల్లారెడ్డి తన సొంత నిధులతోనే జోరుగా అభివృద్ధి పనులు చేయిస్తున్నారు. ఇప్పటికే ఎన్నో గ్రామాలు, కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. అందులో భాగంగానే మేడ్చల్ పెద్ద చెరువు కట్టను అభివృద్ధి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. -మేడ్చల్


మేడ్చల్ పెద్ద చెరువు కట్ట దుస్థితి

‘పెద్ద’మనసు చేసుకోండి..!

మేడ్చల్ పెద్ద చెరువు కట్టపై సీసీ రోడ్డు వేయాలి

- చెరువును అభివృద్ధి చేస్తే ఎంతోమందికి మేలు
- కట్టపై నుంచి పెద్దఎత్తున ప్రజల రాకపోకలు
- మంత్రి మల్లారెడ్డి స్పందించాలని స్థానికుల వినతి

అడుగడుగునా గుంతలు

మేడ్చల్ పట్టణం కిందిబస్తీ నుంచి చెక్‌పోస్ట్ వరకు మేడ్చల్ పెద్ద చెరువు విస్తరించి ఉంది. చెరువు కట్టపై ఏళ్ల క్రితం 44వ జాతీయ రహదారి ఉండేది. మిషన్ కాకతీయలో చెరువు కట్టకు మరమ్మతులు చేసినా.. అది అప్పటి వరకే పరిమితమైంది. మేడ్చల్ నుంచి నిత్యం మేడ్చల్ పారిశ్రామికవాడకు వందల మంది కట్ట మీదుగానే ప్రయాణం సాగిస్తున్నారు. ఆటోలు, నడక దారిలో, ద్విచక్రవాహనాలపై రాకపోకలు సాగిస్తున్నారు. ప్రస్తుతం చెరువు కట్ట అధ్వాన్నంగా తయారైంది. పూర్తిగా గుంతలమయమై ప్రయాణానికి ఇబ్బందిగా మారింది. అడుగడుగునా గుంతలు, వర్షం పడితే చిత్తడిగా తయారై బురదమయంగా మారింది. కట్టపై ఇరువైపులా చెట్లు ఏపుగా పెరిగి ప్రయాణానికి ఇబ్బందిగా మారింది.

రోడ్డు బాగు చేస్తే అందరికీ ఉపయోగం..

మేడ్చల్ నుంచి చెక్‌పోస్ట్ వరకు ఉన్న కట్టపై రోడ్డు వేస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. కట్టపై రోడ్డు వేస్తే పరిశ్రమలకు వెళ్లే కార్మికులకు ప్రయాణం సులువుగా మారుతుంది. కట్టను కొద్దిగా వెడల్పు చేసి వాహనాలు తిరిగేలా తయారు చేస్తే మేడ్చల్ నుంచి


నీటితో కళకళలాడుతున్న మేడ్చల్ పెద్ద చెరువు

నగరం వైపు, నగరం వైపు నుంచి మేడ్చల్‌కు వచ్చే ప్రయాణికులు చెక్‌పోస్ట్ నుంచి జాతీయ రహదారితో సంబంధం లేకుండా కట్టపై నుంచి మేడ్చల్‌కు చేరుకోవచ్చు. దీని వల్ల మేడ్చల్ పట్టణంలో జాతీయ రహదారిపై సగం ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టవచ్చు.

పర్యాటక కేంద్రంగా మార్చవచ్చు..

కట్టను అభివృద్ధి చేస్తే పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయవచ్చు. చెరువు నీటిని రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రభావంతో ఆయకట్టు లేకపోవడంతో వదిలే అవకాశం లేదు. దీంతో చెరువులో ఎప్పుడూ నీరు నిండుగా ఉంటుంది. సిద్దిపేట కోమటి చెరువులో ఏర్పాటు చేసినట్లుగా బోటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు కట్టపై కూర్చొనేందుకు బల్లలు ఏర్పాటు చేస్తే పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉంటుంది. పలు అభివృద్ధి పనులు చేపట్టి మినీ ట్యాంక్ బండ్‌గా మారిస్తే ఎంతోమంది ఎంజాయ్ చేసే అవకాశం ఉంది. ఈ ప్రతిపాదనలను గతంలో పాలకులు తయారు చేసినా అవి ఎవరి హయాంలో అమలు కాలేదు. మంత్రి మల్లారెడ్డి తన సొంత డబ్బులు వెచ్చిస్తూ అభివృద్ధి చేస్తుండటంతో మేడ్చల్ పెద్ద చెరువును తుమ్మ చెరువు తరహాలో అభివృద్ధి చేయాలని మేడ్చల్ వాసులు కోరుతున్నారు.

మంత్రి దృష్టికి తీసుకెళ్లాం


మేడ్చల్ పెద్ద చెరువు కట్ట అభివృద్ధి విషయాన్ని మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లాం. అభివృద్ధి చేస్తే మేడ్చల్‌కు అందం వస్తుందని చెప్పాం. తన దృష్టిలో ఉందని సాధ్యమైనంత త్వరలో అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మున్సిపల్ తరపున సహకారం అందజేస్తాం.

- దీపికనర్సింహారెడ్డి, మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్.

అందరికీ ఉపయోగకరంగా..


చెరువు కట్టను అభివృద్ధి చేస్తే అందరికీ ఉపయోకరంగా ఉంటుంది. ట్రాఫిక్ సమస్య తీరడంతో పాటు, కార్మికులకు, మేడ్చల్ వాసులకు ఎంతో దూరం తగ్గుతుంది. మంత్రి సీసీ, బీటీ రోడ్లు గ్రామాల్లో వేయిస్తున్నట్లుగానే మేడ్చల్ కట్టపై రోడ్డు నిర్మాణం చేయించాలి.

- పీఎల్ లక్ష్మణ్‌రావు ముదిరాజ్, మేడ్చల్

పర్యాటక కేంద్రంగా చేయాలి


మేడ్చల్ పెద్ద చెరువును అన్ని విధాలా అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి. చెరువులో బోటింగ్ ఏర్పాటు చేసి, కట్టపై నైట్ బజారు ఏర్పాటు చేసి, ఫుడ్ కోర్టులు, పిల్లల ఆటలకు ఉపయోపడే వస్తువులను ఏర్పాటు చేస్తే ఎంతో బాగుంటుంది.

- అఫ్సర్ అలీ, మేడ్చల్

ఉద్యమకారుల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం


మంత్రి మల్లారెడ్డి సమక్షంలో ఉద్యమకారుడు జిట్టా శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు

జవహర్‌నగర్: ఉద్యమకారుల పోరాట ఫలితంతోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం మంత్రి మల్లారెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉద్యమకారులు పిన్నోజు సుధాకర్‌చారి, ఎల్లస్వామి, రాజయ్య, మహేష్, పరుశురాం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


మంత్రి మల్లారెడ్డిని కలిసిన నాగారం ఇందిరాప్రియదర్శిని కాలనీవాసులు

దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి నిధులు

కీసర: మంత్రి మల్లారెడ్డిని నాగారం మున్సిపాలిటీకి చెందిన ఇందిరా ప్రియదర్శిని కాలనీవాసులు సోమవారం నగరంలోని ఆయన నివాసంలో కలిశారు. దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షల నగదును మంత్రి మల్లారెడ్డి కాలనీవాసులకు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్‌యాదవ్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సక్సెస్ మీ చేతుల్లోనే..

మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ

మేడ్చల్‌రూరల్: సక్సెస్ ఎక్కడి నుంచో రాదని, ఎవరి సక్సెస్ వారి చేతుల్లోనే ఉంటుందని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ఆ లక్ష్యాన్ని సాధించడమే సక్సెస్ అన్నారు. మనిషిని నడిపించేది మెదడు అని గుర్తించాలని, గౌరవమే పెద్ద ఆస్తి అని తెలిపారు. నిత్య విద్యార్థిగా ఉంటేనే జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలుస్తారని వివరించారు. అంతకుముందు ఐపీఎస్ అధికారి రూపేశ్, జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ మంజూర్ ఉస్సెన్ ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నర్సింహారెడ్డి, సెక్రటరీ త్రిశూల్‌రెడ్డి, ట్రెజరర్ త్రిలోక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లోకనాథం, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


బ్రదర్ షఫీని సన్మానిస్తూ..

రెవెన్యూ గ్రామంగా బర్సిగూడ

కీసర: కీసర మండలంలోని భోగారం అనుబంధ గ్రామమైన బర్సిగూడ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా గుర్తిస్తూ ఈమేరకు సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ప్రభుత్వ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ కార్యదర్శి నవీన్‌మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు బర్సిగూడ గ్రామం రెవెన్యూ గ్రామంగా గుర్తింపు లేకపోవడంతో ఇక్కడి భూములున్న రైతులు ఇబ్బందులు పడ్డారు. ఇకపై ప్రభుత్వం కొత్తగా బర్సిగూడ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా గుర్తించడంతో బర్సిగూడ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గౌడవెల్లిలో అభివృద్ధి పనులు



మేడ్చల్: మండలంలోని గౌడవెల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సర్పంచ్ సురేందర్‌ముదిరాజ్ శంకుస్థాపనలు చేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మినీ చిల్డ్రన్ పార్క్, స్వాగత కమాన్ పనులకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెంటమ్మ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బస్సును పునరుద్ధరించాలని వినతి



మేడ్చల్‌రూరల్: మండలంలోని ఎల్లంపేట్ గ్రామానికి గతంలో వచ్చే బస్సు కొన్ని రోజుల నుంచి రావడం లేదని తిరిగి పునరుద్ధరించాలని గ్రామ ఉపసర్పంచ్ గోప గణేశ్, వార్డు సభ్యులు డిపో మేనేజర్ సుధాకర్‌కు వినతి పత్రం అందజేశారు. గతంలో గ్రామ విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం 8.30 గంటల సమయంలో వచ్చే బస్సును తిరిగి కొనసాగించాలని కోరారు. ఉపసర్పంచ్ గణేశ్, వార్డు సభ్యులు రమేష్ యాదవ్, సుధాకర్, నాయకులు రాజిరెడ్డి, ఎల్లయ్య, నర్సింహ పాల్గొన్నారు.

రామలింగేశ్వరుడికి భస్మాభిషేకం


కీసర: శ్రావణ మాసోత్సవాల ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో భాగంగా రెండో సోమవారం కీసరగుట్ట శ్రీభవానీరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వేదపండితులు విశేష పూజలను నిర్వహించారు. గర్భాలయంలో కొలువైన శ్రీస్వామివారికి తెల్లవారుజామున మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం అనంతరం భస్మాభిషేకం కన్నుల పండువగా నిర్వహించారు. శివుడికి ఇష్టమైన సోమవారం కావడంతో స్వామివారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు కీసరగుట్టకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ తటాకం రమేష్, ఈఓ నాగేందర్, ఫౌండర్ ఫ్యామిలీ సభ్యులు, ట్రస్టు బోర్డు సభ్యులు, భక్తులు, పండితులు బల్‌రాంశర్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మున్సిపాలిటే లక్ష్యంగా..



కీసర: నాగారం మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు వెస్ట్‌గాంధీనగర్‌కాలనీలో రూ.5 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులతో పాటు రాంపల్లి పరిధిలో గోకుల్‌నగర్‌లో కాలనీ డ్రైనేజీ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులోని సమస్యలను పరిష్కరించేందుకు పెద్దఎత్తున మున్సిపల్ నిధులను కేటాయిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, కౌన్సిలర్లు గోక కళావతి, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, కాలనీ అసోషియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో వంద శాతమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్

సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రభుత్వ ప్రాధాన్యతకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నట్లు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్ తెలిపారు. ఉన్నతాధికారుల సూచనలు, సలహాలను పాటిస్తూ.. ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి పథకాలను జిల్లాలో వంద శాతం లక్ష్యం సాధించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. హరితహారంలో భాగంగా లక్ష్యం మేరకు మొక్కలు నాటుతున్నామన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీ లక్ష్యానికి అనుగుణంగా పంపిణీ చేస్తున్నామన్నారు. బీసీ, మైనారిటీ సంక్షేమ పథకాలకు సంబంధించి జిల్లాలో లబ్ధిదారులను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఎంపిక కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. గృహలక్ష్మి పథకం కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తిస్తున్నట్లు



తెలిపారు. జిల్లాలో కారుణ్య నియామకాలు పూర్తి చేసామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకలు, హరితహారం, ఆసరా ఫించన్లు, గొర్రెల పంపిణీ, బీసీ, మైనారిటీలకు రూ.లక్ష ఆర్థిక సహాయం, గృహలక్ష్మి, దళిత బంధు, ఇంటి పట్టాల పంపిణీ, జీఓ 59, కారుణ్య నియామకాలు, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ వంటి పలు విషయాలపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా మారాలి


ఓరియంటేషన్ డేలో ఎమ్మెల్యే వివేకానంద

మేడ్చల్‌రూరల్: విద్యార్థులు నేటి పోటీ ప్రపంచాన్ని తట్టుకుని నిలవాలని, అందుకు తగ్గట్టు సిద్ధం కావాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాల ఓరియంటేషన్ డేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టీ హబ్ ఏర్పాటుతో ఎంతోమంది ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు మంచి అవకాశాలు కల్పించిందన్నారు. విద్యార్థులు మంచి ప్రణాళికలు రూపొందించుకుని, వాటిని అమలు చేసేందుకు సిద్ధమవ్వాలని తెలిపారు. జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ మన్సూర్ హుస్సేన్ మాట్లాడుతూ భవిష్యత్‌లో హైదరాబాద్ ఫైనాన్షియల్ సిటీగా మారబోతుందని ఈ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు ఫైనాన్స్ రంగంలో పనిచేయడానికి సిద్ధం కావాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బాలారెడ్డి, సెక్రటరీ టీవీ రెడ్డి, డైరెక్టర్ సరోజ, ప్రిన్సిపాల్ శ్రీలత, డైరెక్టర్లు అనురాగ్‌రెడ్డి, రాజు, టీపీఓ శ్రీకాంత్, ఏవో హరిప్రసాద్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో పనిచేస్తే విజయం

ఘట్‌కేసర్: నిబద్ధత అనేది లక్ష్యాల వైపు మనల్ని నడిపించే తిరుగులేని శక్తి అని హైదరాబాద్ జేఎన్టీయూ డిప్యూటీ డైరెక్టర్, డైరెక్టరేట్ ఆఫ్ అకడామిక్ అఫైర్స్ శ్వేత అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని కొండాపూర్ సంస్కృతి ఇంజినీరింగ్ కళాశాల బీటెక్ మొదటి సంవత్సరం ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌కు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశ్వాసం, నిబద్ధత మన జీవితాలపై లోతైన ప్రభావం చూపుతాయన్నారు. విజయం సాధించాలంటే ఆత్మవిశ్వాసం, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఉదయ్‌కిరణ్, సంస్కృతి



మాట్లాడుతున్న ముఖ్యఅతిథి శ్వేత

విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్ రెడ్డి, చైర్మన్ రమణారెడ్డి, గౌరవ అతిథి చిరంజీవి, హెచ్ఓడీ రాజేశ్వర్‌రెడ్డి, టీపీఓ నీలం సింగ్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంలో నిష్ణాతులను చేసేందుకే శిక్షణ

ఐటీసీ అకాడమీ తెలుగు రాష్ట్రాల హెడ్ గోపాల్

ఘట్‌కేసర్: విద్యార్థులను అధునాతన సాంకేతిక పరిజ్ఞానంలో నిష్ణాతులను చేసేందుకు అధ్యాపకులకు శిక్షణ ఇస్తున్నట్లు ఐటీసీ అకాడమీ తెలుగు రాష్ట్రాల హెడ్ గోపాల్ అన్నారు. వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో సీఎస్ఈ, ఐటీసీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ‘సేల్స్‌ఫోర్స్’ టెక్నాలజీపై అధ్యాపకులకు ఐదు రోజుల అధ్యాపకుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీసీ అకాడమీ నుంచి ఏటా సుమారు 12 వేల మంది అధ్యాపకులు, సుమారు 20 వేల మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారన్నారు. డీన్ విష్ణుమూర్తి, డీన్ విజయకుమార్, శ్రీదేవి, సమన్వయకర్త రమణకుమార్, శివప్రకాంత్, ఐటీసీ ప్రతినిధులు పాషా, రాఘవేంద్రస్వామి, అధ్యాకులు పాల్గొన్నారు.


ముఖ్యఅతిథి గోపాల్‌తో అనురాగ్ యూనివర్సిటీ అధ్యాపకులు

క్లుప్తంగా...

డీఎల్‌పీఓపై ఫిర్యాదు

మేడ్చల్: డివిజనల్ పంచాయతీ అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదును అందజేశారు. గౌడవెల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ అలేవుట్‌లో స్కూల్ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నా తప్పుడు నివేదికలు డీఎల్‌పీఓ ఇచ్చారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదు చేశారు.

యోగా ఫర్ యంగ్‌స్టర్స్



మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలోని సీఎంఆర్‌ఐటీ కళాశాలలో సోమవారం యోగా ఫర్ యంగ్‌స్టర్స్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్, ఈకో క్లబ్, స్కౌట్స్ అండ్ గైడ్స్, టీమ్ ఆయుధ, యోగా క్లబ్ ఆధ్వర్యంలో యోగా ఫర్ యంగ్‌స్టర్స్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు యోగాసనాలు, వాటి ప్రయోజనాలను వివరించారు. సుస్థిరమైన అభివృద్ధి సాధించాలంటే యువతలో శాంతి కీలకపాత్ర పోషిస్తుందని, యోగాతో మరింత మెరుగు పడుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో యోగా నిపుణులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ, పోచమ్మ అమ్మవార్లకు పూజలు



కీసర: కీసరగుట్టలో గ్రామ దేవతలు ఎల్లమ్మతల్లి, పోచమ్మతల్లి ఆలయాల్లో అర్చకుల చేత పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.మాధురి, ఉపసర్పంచ్ లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బెలిదే రమేష్‌గుప్తా, నాయకులు అల్లదుర్గం ఆంజనేయులు, భానుశర్మ, గంగారం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై 96 ఫిర్యాదులు

జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

సాక్షి, మేడ్చల్ జిల్లా: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలు, బస్తీలు, గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై 96 వినతులను రాతపూర్వకంగా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణిలో ప్రధానంగా మిస్సింగ్ సర్వే నంబర్లు, భూ విస్తీర్ణంలో తేడాలు, భూమి రకంలో తేడాలు, నిషేధిత జాబితా నుంచి తొలగించడం, పట్టా భూమి అసైన్డ్ భూములుగా నమోదవడం వంటి సమస్యలపై పలువురు జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేశారు. అలాగే, భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలపై కూడా వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల అర్జీలను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిశీలించి, వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.





బీఆర్ఎస్‌లో చేరికలు

మేడ్చల్: మున్సిపాలిటీ పరిధిలోని గిర్మాపూర్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి మల్లారెడ్డి నివాసంలో ఆయన వారికి స్వాగతం పలికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మేడ్చల్ నియోజకవర్గంలో తాను చేస్తున్న అభివృద్ధి పనులు, సీఎం ప్రవేశ పెడుతున్న పథకాలతో గ్రామాల్లో ప్రతిపక్ష పార్టీలు ఖాళీ అవుతున్నాయని మంత్రి అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, జెడ్పీటీసీ శైలజ విజయానందరెడ్డి ఉన్నారు. పార్టీలో చేరిన వారిలో ప్రేంకుమార్, దశరథ, కుమార్, యాదగిరి, రాజలింగం, ముత్యాలు, శ్రీను, పాండు తదితరులు ఉన్నారు.

క్రీడాకారులకు క్రీడాదుస్తుల పంపిణీ



కీసర: కీసర జోనల్‌స్థాయి ఖోఖో పోటీలు సోమవారం కీసర ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో ప్రారంభమయ్యాయి. క్రీడాపోటీల సందర్భంగా క్రీడాపోటీల్లో పాల్గొంటున్న కీసరగుట్టకు చెందిన విద్యార్థులకు సుమారు 25 మంది క్రీడాకారులకు కీసర మాజీ ఎంపీటీసీ సభ్యుడు బెలిదే రమేష్ గుప్తా, క్రీడాదుస్తులను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ చేసేందుకు ముందుంటానన్నారు. జోనల్‌స్థాయిలో చక్కటి ప్రతిభ కనబర్చి రానున్న జిల్లాస్థాయి క్రీడాపోటీల్లో సత్తాచాటాలన్నారు.

హరితహారాన్ని విజయవంతం చేయాలి

కీసర: నాగారం మున్సిపాలిటీలో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకురావాలని నాగారం 7వ వార్డు కౌన్సిలర్ గూడూరు సబితాఆంజనేయులుగౌడ్ అన్నారు. సోమవారం వార్డు పరిధిలోని వివిధ కాలనీవాసులకు హరితహారంలో భాగంగా హోంనీడ్స్ మొక్కలను పంపిణీ చేసే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో పెద్ద ఎత్తున హరితహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

